REGD. NO. 40 A.

విడి ప్రతి 12 నయాపైసలు

15-11-57 శుక్రవారం

**ప్రవాహంలో 10 మైళ్లు నిరపాయంగా పోయినస్త్రీ**

వాదెళ్లవారి ఖండ్రిగనుండి ఒక గర్భవతి ప్రవాహంలో కొట్టుకొనిపోయి, 10 మైళ్లక్రింద కుదిరివద్ద చెట్టు పట్టుకొని నిలిచిందట. తర్వాత ఆమెను సూళ్లూరుపేట హాస్పిటల్లో చేర్చగా సుఖంగా ప్రసవించిందట!

# జమీన్ రైతు

**5 మైళ్లు సైకిలు ప్రయాణం చేసిన మొహిబుల్లా**

సూళ్లూరుపేట చేరుకోడానికి కలెక్టరు మొహిబుల్లా 5 మైళ్లు సైకిల్లో ప్రయాణం చేశారట. ఈ వయస్సులో తన ఆరోగ్యాన్నిగూడా లెక్క చేయకుండా వీరు యింత శ్రమతీసుకొని వరదబాధితుల నాదుకొనడం ప్రశంసనీయంగదా!

సంపుటి 29 ⁑ మేనేజింగు ఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 46

# స్మశానవాటికగా మారినసూళ్లూరు పేటతాలూకా

## నేలచదరమై, 27మంది ప్రాణాలుకోల్పోయిన, పశువులకళేబరాలతో దుర్గంధభూయిష్టంగా వున్న నాదెళ్ల వారిఖండ్రిగ విషాద దృశ్యాలు

## 105 గ్రామాలకు దెబ్బ : 70 ప్రాణాలుబలి : 50వేలమంది నిర్వాసులయ్యారు : జిల్లాలో కనివిని ఎరుగని బీభత్సం

### మంత్రులు గోపాలరెడ్డి, తిమ్మారెడ్డిగార్ల పర్యటన

సూళ్లూరుపేట తాలూకా ఒకస్మశానవాటికగామారింది. లెక్కకు వచ్చినవారు 70 మంది అయినా, వెల్లువలలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య యింకా చాలా హెచ్చుగా వుంటుందని అనధికార వర్గాలవారి అంచనా. పశువులు, వన్యజీవాలు వేనకవేలు పోయాయి. మనుష్యుల శవాలు కొన్ని యిప్పటికీ అట్లనే వున్నవట. ఇక పశువుల కళేబరాలు ఎచ్చటచూచినా కుప్పతిప్పలుగా పడివున్నవి. ఈ ప్రాంతమంతా దుర్గంధంతో నిండిపోయివున్నది.

వెల్లువలవల్ల ఎంతనష్టం జరిగింది పూర్తి వివరాలు తెలియడానికి కొంతకాలం పడుతుంది. కాని నష్టం కోటకిపైగా వుంటుందని తాత్కాలిక అంచనా. సూళ్లూరుపేట తూర్పుగ్రామాల పరిస్థితులు తెలియరాలేదు.

శ్రీయుతులు గోపాలరెడ్డి, తిమ్మారెడ్డిగారలు యీ గ్రామాన్ని దర్శించారు.

ఈ గ్రామంలో పొలాలలోని పంటలు పాడైనవి. వడ్లకుప్పలు కొట్టుకపోయినవి. నిల్వవుండిన మిరపకాయలు విపరీతంగా నష్టమైనవి. డబ్బు, బంగారు నగలు, విలువైన వస్తువులు వెల్లువలలో కలసిపోయినవి. వంటిమీద వుండిన గుడ్డలుతప్ప ఈ గ్రామస్తులకు యింకేమీ మిగలలేదు. ఈ ఒక్క గ్రామంలోనే రెండు మూడు లక్షల రూపాయలు నష్టముంటుందని గ్రామస్తులు చెప్తున్నారు.

ఈ గ్రామస్తులు యిక అచ్చట నివసించ

**అధికార్ల ఆదర్శకృషి**

వరదబాధిత ప్రాంతంలో అధికార్లు ఆదర్శంగా పనిజేస్తున్నారు. కలెక్టరు మొహిబుల్లా, డి.యస్.పి. ఆనందరాంగారలు సకాలంలో, ఎన్నో యిబ్బందులను అధిగమించి, అచ్చటికిచేరి, సహాయకృషికి వుపక్రమించారు.

గూడూరు సబ్ కలెక్టరు, యువకుడు శ్రీ లూథర్ అందరికంటే ముందు సూళ్ళూరుపేట చేరుకొని, గ్రామాలు తిరిగి, బాధిత ప్రజలలో విశ్వాసాన్ని కల్గించారు. గూడూరు డిప్యూటీ. యస్. పి. శ్రీ రామకోటారెడ్డిగారి కృషిగూడా చెప్పుకోదగింది.

వీరందరూ మంత్రుల అభినందనలనేగాక, ప్రజల అభిమానాన్నిగూడా పొందడం ప్రశంసనీయమైన విషయం. వత్తూరు, వరద బాధితు

**వరదబాధితులస్థితి హృదయవిదారకం —శ్రీ గోపాలరెడ్డి**

ఈనెల 12, 13 తేదులలో ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సూళ్ళూరుపేట, గూడూరు తాలూకాలలో వర్షాలు, వెల్లువలకు గురయిన ప్రాంతాలను సందర్శించి, వారి పర్యటనానంతరం పత్రికా ప్రకటనచేస్తూ, ఈ వరదల బీభత్సం అనుకున్నదానికంటె విశేషంగా వుందన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారింకా ఇలా అన్నారు:

"వరద బీభత్సం వూహించిన దానికంటె విపరీతంగావుంది. వెన్వెంటనే ప్రభుత్వోద్యోగులు, రైల్వే అధికారులు, సహాయ కార్యక్రమం ప్రారంభించడం సంతోషించదగిన విషయం. ప్రవాహంలో కొట్టుకొని పోయింది పోగా మిగిలినదానితో ప్రజలు సూళ్ళూరుపేటకు చేరి అక్కడ శరణార్థులు

పోయారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ మునుస్వామి కూడా సర్వస్వం కోల్పోయాడు. ఆయన వ్యవసాయం వెల్లువలలో అంతర్థానమై పోయింది. కాళంగినది పరివాహం 30 అడుగుల వరకు పొంగింది. దాని ఫలితమే యీ వరదల బీభత్సం. తిండి ఆహారం, గుడ్డలు, అక్కడి ప్రజల తక్షణావసరాలు. వరద బాధితుల సహాయ పునరావాస కార్యక్రమంలో ప్రభుత్వోద్యోగులతో సహకరించి పనిచేయవలసిందిగా అన్నిపార్టీలను విజ్ఞప్తి చేస్తున్నాను. వరద బాధితులకు సహాయాన్ని ఏర్పాటు చేయడంలోను, వారిమస్తుల విషయంలోను అవసరమైన సహాయమంతా ప్రభుత్వం చేస్తుంది. తమ సర్వస్వం కోల్పోయినవ్యక్తులకు, వరద బాధితులు [illegible]

# జమీన్ రైతు

నెల్లూరు, [illegible]
[illegible] కార్తీక 1879 (15–11–1957)

## సహాయపడండి!

నెల్లూరుజిల్లా చరిత్రలో కనివిని యెరుగని విధ్వంసం, సూళ్ళూరుపేట తాలూకా, గూడూరు తాలూకాలోని కొంతభాగంలో సంభవించినది. 1927 లో వచ్చిన [illegible]

# గూడూరు తా॥లో వరదల నష్టం

### రోడ్లు దెబ్బతిని, రాకపోకలకు ఆటంకము

—నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి

### వాకాడు ఒక దీవిగా తయారైనది!

### చల్లకాలువ ప్రవాహం వల్ల గ్రామాల మునక

### కల్లూరు దుస్థితి

—[illegible] వెంకటసుబ్బారెడ్డి.

## వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు

### రాష్ట్రప్రభుత్వం - రెండు లక్షలు

### గవర్నరు - రు. 5 వేలు

### నెల్లూరు మున్సిపాలిటీ - రు. 5 వేలు

### పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి రు. 2 వేల విరాళం

### వస్త్ర సహాయం

### వరదప్రాంతానికి సంచార వైద్యశాల చేరింది

(Mobile Medical Van)

# నెల్లూరు పట్టణం

విమర్శకుడు

### ముఖ్యమంత్రి కార్యక్రమం

17–11–57 తేదీ మధ్యాహ్నం [illegible]

17, 18 తేదిల్లో వరదబాధిత ప్రాంతాలలో పర్యటిస్తారు.

### సానుభూతి

### అభినందనలు

### బజారు దరలు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి 1 కి | 325.0.0 |
| జి. బి. | " | 335.0.0 |
| మిల్లు బియ్యం 160 పా. కట్ట | | 44.8.0 |

### నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరు ఆనకట్టమీద | 1. 6 అ. |
| సంగం ఆనకట్టమీద | 2. 0 అ. |
| [illegible] | 21. 0 అ. |
| పళ్ళపల్లి | 9. 8 అ. |
| నెల్లూరు చెరువు | 16. 4 అ. |

— : వర్షం : —

9 తేది 2. 46 అం., 14 తేది 2. 46 అం. మొత్తం యీ వారంలో 5 అంగుళాల వర్షం కురిసింది.

### సూళ్లూరుపేట

(4 వ పేజీ తరువాయి)

13 తేది [illegible] పర్యటించారు.

### శ్రీ గోపాలరెడ్డిగారు

### పర్యటించిన పెద్దలు

— మా ప్రత్యేక విలేకరి

కవిరాజ యమ్. యమ్. సేన్‌గారి
ప్రసిద్ధ ఔషధములు.

1. [illegible]
2. వసంతకుసుమాకరరస
3. [illegible]

కవిరాజ యమ్. యమ్. సేన్ & కో. (లిమిటెడ్)
10/1 & 19 [illegible], కలకత్తా-1.

